మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 1-09-2025 | సంపుటి : 14 | సంచిక :86 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 1-09-2025 | Volume :14 | Issue:86 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


# సీబీఐ కావాలా..?
# సీబీసీఐడీ కావాలా..?



అసంపూర్తి సమాచారంతో హరీష్ రావు తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టించాలని ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం (ఆగస్టు 31) కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై తెలంగాణ అసెంబ్లీలో లఘుచర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. ప్రాణహిత చేవెళ్లలో నీరు అందుబాటులో ఉంది. హైడ్రాలజీ అనుమతులు ఇస్తున్నామని ఆనాటి కేంద్ర మంత్రి ఉమా భారతి అక్టోబర్ 24, 2014 న స్పష్టంగా చెప్పారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. 205 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని లెటర్ రాస్తే.. హరీష్ రావు మళ్లీ పరిశీలించాలని మళ్లీ లేఖ రాశారన్నారు. బీఆర్ఎస్ నేతల తప్పుడు విధానాలతో మళ్లీ పరిశీలించాలని లేఖ రాశారని సీఎం తెలిపారు. ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచి సర్టిఫికెట్ తీసుకున్నాక మళ్లీ పరిశీలించాలని ఎవరైనా అడుగుతారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

2009 లో కూడా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నీరు అందుబాటులో ఉందని అనుమతి నిచ్చిందన్నారు. ఈ రికార్డులను కావాలనే ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తొక్కిపెట్టింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్సలో వాస్తవాలని బయటపెట్టారనే వారిపై విషం చిమ్ముతున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు. హరీష్ రావు తప్పు చేశారని నివేదికలోని పేజీ నెంబర్ 98 లో స్పష్టంగా పొందుపరిచారని ముఖ్యమంత్రి వివరించారు. సీబీఐ కావాలా, సీబీ సీఐడీ కావాలా ఏ విచారణ కావాలో చెప్పకుండా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అసంపూర్తి సమాచారంతో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన హరీష్ రావు వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి కోరారు.

హరీష్ రావు చెప్పిన అబద్దాన్ని మళ్లీ మళ్లీ చెబుతున్నారని, ఆనాడు మంత్రిగా ఉన్న హరీష్ రావు ఈనాటికీ మంత్రిగా ఉన్నట్టుగానే భావిస్తున్నారన్నారు. నీరు అందుబాటులో ఉందని చెప్పినా మళ్లీ పరిశీలించాలని లేఖ రాయాల్సిన అవసరం ఏమొచ్చిందని ముఖ్యమంత్రి నిలదీశారు. ప్రాజెక్టు నిర్మించుకుంటామని వాదించకుండా.. పేరు మార్చి ఊరు మార్చి దోపిడీకి పాల్పడ్డారని సీఎం రేవంత్ ఆరోపించారు. 2014 లో నీరు అందుబాటులో ఉందని చెప్పిన విషయం దాచి 13 మార్చి 2015 న ఉమా భారతి లేఖను పట్టుకుని హరీష్ కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. విద్యాసాగర్ రావు బతికి ఉంటే వీళ్ల అబద్ధాలు వినలేక అదే కాళేశ్వరంలో దూకి ఆత్మహత్య చేసుకునేవారన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టొద్దని ఎప్పుడూ చెప్పలేదని ముఖ్యమంత్రి అన్నారు. ఎత్తు తగ్గించుకోవాలని మాత్రమే వాళ్ళు సూచించారు. నిజాం కంటే ధనవంతుడు కావాలన్న దుర్బుద్ధితో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ చేశారని ఆరోపించారు. మేడిగడ్డ దగ్గర కట్టాలని కేసీఆర్, హరీష్ ముందే నిర్ణయించుకున్నాక రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీని నియమించారని సీఎం అన్నారు. రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక వారికి అనుకూలంగా లేదని ఆ నివేదికను తొక్కిపెట్టి వాళ్లు అనుకున్న చోట ప్రాజెక్టు కట్టారని ఆరోపించారు. వీళ్ల ఉద్దేశమే తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు తరలించడం.. వీళ్ల ప్రణాళికలకు ఆదిలోనే రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ అడ్డు చెబితే ఆ నివేదికను కనిపించకుండా మాయం చేశారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందనే తెలంగాణ తెచ్చుకున్నామన్న సీఎం రేవంత్.. ఏనుగులను తినేవాళ్లు పోయారనుకుంటే పీనుగులను తినేవాళ్లు వచ్చారన్నారు. ఇప్పటికీ హరీష్ రావు మొండి వాదనకు దిగుతున్నారు. రిటైర్డ్ ఇంజనీర్స్ కమిటీ నివేదికను పట్టించుకోకుండా దురుద్దేశ పూర్వకంగా రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టారని ఘోష్ కమిషన్ నివేదికలో పేజీ నెంబర్ 63 లో స్పష్టంగా చెప్పారన్నారు. నిపుణుల కమిటీ విచారణలో తన మామ, బావమరిది చేశారని హరీష్ రావు తన నిస్సహాయతను ఒప్పుకున్నారని 65వ పేజీలో స్పష్టంగా ఉంది. అందుకే నివేదికపై చర్చ జరగకుండా హరీష్ రావు ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా ఏ విధమైన విచారణ చేపట్టాలో హరీష్ రావు చెప్పాలని ముఖ్యమంత్రి కోరారు.

## హైదరాబాద్ విమోచన దినోత్సవం ముందు ప్రధాని మోదీ సందేశం



హైదరాబాద్, ఆగస్టు31, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ(ఆదివారం) 'మన్ కీ బాత్' కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని బోరబండ సైట్%-%3, ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ద్వారా హైదరాబాద్ ప్రజలు చేసిన నిస్వార్థ త్యాగాలను గుర్తుచేశారని.. అలాగే భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేతృత్వంలోని 'ఆపరేషన్ పోలో'ను ప్రశంసించారని తెలిపారు కిషన్‌రెడ్డి. ఇది నిజాం పాలన నుంచి హైదరాబాద్ విముక్తికి దారితీసిందని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. స్వాతంత్ర్యం రావడానికి హైదరాబాద్ 1948 సెప్టెంబర్ 17వ తేదీ వరకు ఎలా వేచి ఉండాల్సి వచ్చిందో కూడా ప్రధానమంత్రి మోదీ వివరించారని తెలిపారు. ఈ క్రమంలో హైదరాబాద్ అవశ్యకత గురించి కూడా ప్రధాని మోదీ చెప్పారని అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ మాటలను గుర్తు చేశారని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' ద్వారా హైదరాబాద్ ప్రజలు చేసిన నిస్వార్థ త్యాగాలను గుర్తుచేశారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## కేసీఆర్‌పై మల్లు భట్టి విక్రమార్క ఫైర్



హైదరాబాద్, ఆగస్టు31, కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్ ప్రభుత్వం చేసిన దోపిడీని ప్రజలు చూస్తున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు ఏమైనా దైవాంశ సంభూతులా అని ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ పారదర్శకంగా విచారణ జరిపిందని ఉద్ఘాటించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఇవాళ(ఆదివారం) తెలంగాణ అసెంబ్లీలో లఘు చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. కేసీఆర్, హరీష్‌రావులకు పీసీ ఘోష్ కమిషన్ నోటీసు వచ్చింది కాబట్టే మీరు విచారణకు వెళ్లారని... చెప్పాల్సింది చెప్పారని తెలిపారు మల్లు భట్టి విక్రమార్క. ఇవ్వాల్సిన కాగితాలు ఇచ్చారని.. ఆ తర్వాతనే కమిషన్ రిపోర్ట్ ఇచ్చిందని గుర్తుచేశారు. తమకు కక్ష సాధింపు ఉంటే, ఇప్పటికే ఏం చేయాలో అది చేసే వాళ్లమని చెప్పుకొచ్చారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక అసెంబ్లీలో పెట్టొద్దని, చర్చ చేయొద్దని హైకోర్టుకు వెళ్లి చేయాల్సింది అంతా మీరే చేశారని వెల్లడించారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను లక్ష కోట్లకు పెంచారని విమర్శించారు. ఎత్తిపోసిన నీళ్లకంటే మీరు కిందికి వదిలేసిన నీరే ఎక్కువ అని చెప్పుకొచ్చారు మల్లు భట్టి విక్రమార్క.బాబా సాహెబ్ పేరు ఉండొద్దని కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరును మార్చారని మల్లు భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. ఈ ప్రాజెక్ట్ మీ కోసం కట్టుకున్నది కానీ ప్రజల కోసం కాదని స్పష్టం చేశారు. హరీష్‌రావు అన్ని చెప్పారు కానీ కాళేశ్వరం రిపోర్ట్‌పై ఏం చేయాలో ఎందుకు చెప్పాలేదని ప్రశ్నించారు. ఈ నివేదిక పై ఏం చర్యలు తీసుకుందామో అందరూ చెప్పాలని సూచించారు. కాళేశ్వరం రిపోర్ట్‌పై ఓ నిర్దిష్టమైన నిర్ణయం ఈ రోజు జరగాలని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఈవో నియామకం..

హైదరాబాద్, ఆగస్టు 31: వేములవాడ ఈవోగా రమాదేవిని ఎటువంటి ఒత్తిడులు కానీ, ఎవరి అభీష్టం మేరకు కానీ నియమించ లేదని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కార్యాలయం స్పష్టం చేసింది. వేములవాడ ఈవో నియామకంపై వస్తున్న వార్త కథనాలపై తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కార్యాలయం ఆదివారం వివరణ ఇచ్చింది. సదరు ఈవో రమాదేవిని తొలుత హౌసింగ్ డిపార్టుమెంటుకు పంపాలని ఆదేశాలు రాగా.. సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆమోదం తీసుకొని మళ్లీ ఎండోమెంట్ డిపార్టుమెంటులో ఆమెను కొనసాగించాలని మంత్రి

2 లో



## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ రోజుకో మాట

**బీసీలకు న్యాయం జరగాలంటే రాజ్యాంగ సవరణ జరగాలని కేటీఆర్ తెలిపారు. చట్టసభల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్మానం చేశామన్నారు. బీసీ సబ్ ప్లాన్ కూడా పెట్టాలని ఆయన సూచించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ రోజుకో మాట మాట్లాడుతోందని విమర్శించారు.**



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల బిల్లును స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అలాగే బీసీ బిల్లుతో ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుకు రాజకీయ, సామాజిక, ఆర్థిక స్థితిగతులు లేవని ఆరోపించారు. గతంలో యూపీఏ ప్రభుత్వంలో తాము భాగస్వాములుగా ఉన్నామని గుర్తు చేశారు. ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలని కేసీఆర్ గతంలో సూచించారని తెలిపారు. బీసీలను తమ పార్టీ స్పీకర్‌గా, కౌన్సిల్ చైర్మన్‌గా చేసిందని పేర్కొన్నారు. బీసీల కోసం గతంలో కేసీఆర్ అనేక పోరాటాలు చేశారని చెప్పారు. 50 శాతం సీలింగ్ తీసేలా రాజ్యాంగ సవరణ చేయాలని స్పష్టం చేశారు.బీసీలకు న్యాయం జరగాలంటే రాజ్యాంగ సవరణ జరగాలని కేటీఆర్ తెలిపారు. చట్టసభల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్మానం చేశామన్నారు. బీసీ సబ్ ప్లాన్ కూడా పెట్టాలని ఆయన సూచించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ రోజుకో మాట మాట్లాడుతోందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై నాలుగు సార్లు సీఎం మాట మార్చారని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్ అంశాన్ని పార్లమెంట్‌లో ఎందుకు లేవనెత్తడం లేదని ప్రశ్నించారు. కులగణన శాస్త్రీయంగా చేయాలని చెప్పామని పేర్కొన్నారు. తాము చేసిన ఇంటింటి సర్వేలో బలహీనవర్గాల సంఖ్య 52శాతం ఉంటే.. మీ సర్వేలో 6 శాతం ఎలా తగ్గిందని నిలదీశారు. తమ కుటుంబం పాల్గొనకపోతే 6 శాతం తగ్గుతుందా..? అని ధ్వజమెత్తారు. డిక్లరేషన్ కాదు.. కావాల్సింది డెడికేషన్ అని కేటీఆర్ చురకలు పెట్టారు.

## లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నాలుగేళ్లలోనే కూలింది



2 లో

# ఈవో నియామకం..

కొండా సురేఖ నిర్ణయించారని పేర్కొంది. ఆ క్రమంలో వేములవాడ ఈవోగా రమాదేవిని నియమిస్తూ.. ఉత్తర్వులు ఇవ్వాలని మంత్రి కొండా సురేఖ ఆదేశించారని చెప్పింది. వేములవాడ ఈవోగా రమాదేవి నియామకం ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్ అభీష్టం మేరకు జరిగిందంటూ ఆగస్టు 31వ తేదీన ఆంగ్ల పత్రిక ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ కార్యాలయం స్పందించింది. కాగా ఈ అంశంలో ఎండోమెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ సొంత నిర్ణయం ఏ మాత్రం లేదని గుర్తించాలని మీడియా మిత్రులకు తెలంగాణ దేవాదాయ మంత్రి కొండ సురేఖ కార్యాలయం వివరణ ఇచ్చింది.అదీకాక.. ఈ రోజు ఆంగ్ల పత్రికలో వెలువడిన కథనం.. కొంత మేర తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే విధంగా ఉందని అభిప్రాయపడుతూ.. దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయం ఈ మేరకు వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్ ప్రమేయం లేదని.. మంత్రి కొండా సురేఖ ఆదేశాలతోనే ఈవోగా రామాదేవి నియామకం జరిగిందని మంత్రి కార్యాలయం స్పష్టం చేసింది.

## లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నాలుగేళ్లలోనే కూలింది

హైదరాబాద్, ఆగస్టు31, కాళేశ్వరం కమిషన్ నివేదికపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరుగుతోంది. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై లఘుచర్చను ప్రారంభించారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.87,449 కోట్ల ఖర్చు అయిందని తెలిపారు. నిరుపయోగంగా మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ఉన్నాయని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలాంటి మేడిగడ్డ కూలిందని వివరించారు. 20 నెలల నుంచి ఈ ప్రాజెక్టు నిరుపయోగంగా ఉండటం బాధాకరమని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి. అతిపెద్ద ప్రాజెక్టుగా కాళేశ్వరం పనులను కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిందని గుర్తుచేశారు. తెలంగాణకు ఇది చాలా బాధాకరమైన రోజు అని అభిప్రాయపడ్డారు. ప్రాణహిత - చేవెళ్ల కట్టాలని 2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. ప్రాణహిత - చేవెళ్లపై 2014 నాటికే రూ.11,600 కోట్లను అప్పటి ప్రభుత్వం ఖర్చు చేసిందని స్పష్టం చేశారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు సరికాదని నాటి ప్రభుత్వ కమిటీ చెప్పిందని వివరించారు. వాప్కోస్ రిపోర్టు రావడానికి ముందే మేడిగడ్డ బ్యారేజ్‌ను కట్టాలని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని.. సాంకేతిక అంశాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని ప్రశ్నించారు. అయితే మంత్రి ఉత్తమ్ ప్రసంగానికి అడుగడుగునా బీఆర్ఎస్ నేతలు అడ్డుపడారు.కేబినెట్ అనుమతి లేకుండానే కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్ ప్రభుత్వం ముందుకు వెళ్లిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు. కాళేశ్వరం పూర్తి చేయడానికి రూ.లక్షా 27 వేలకోట్లు అవసరమని పేర్కొన్నారు. లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్ష ఎకరాల కొత్త ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేదని తెలిపారు. లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్టు నాలుగు ఏళ్లలోనే కూలిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నుంచే ఈ ప్రాజెక్టులో లోపాలు బయట పడ్డాయని క్లారిటీ ఇచ్చారు. బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయొద్దని అధికారులు చెప్పినా బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వినలేదని.. దాని ఫలితంగానే మేడిగడ్డ బ్యారేజ్ కూలిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.

## ఉప్పల్ బాగయత్తు ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఐదవ రోజు వినాయక నిమజ్జనం

– లడ్డు వేలం పాటలో 1 లక్ష .17 వేలకు లడ్డును దక్కించుకున్న సినీ నిర్మాత హీరో పంజల జైహింద్ గౌడ్



**ఉప్పల్ ఆగస్టు 31 ( నమస్తే హైదరాబాద్):** హెచ్ఎండిఏ అవుట్ నందు నూతనంగా ఏర్పడిన ఉప్పల్ భగయ త్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం ఆదివారం నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం వేయడం జరిగింది. ఈ వేలంపాట పోటీలో సినీ నిర్మాత హీరో నవ సంఘర్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్ 1లక్ష 17వేలకు పాడి లడ్డు లడ్డును దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఉప్పల్ బాగయత్ నూతన సంక్షేమ సంఘం సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేకల దయాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈగ సంతోష్ ముదిరాజ్, బొమ్మల సుధాకర్, ట్రెజరర్ మరి పడగా రమాకాంత్ రెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీ ఆకుల చంద్ర మోహన్, జాయింట్ సెక్రెటరీ కల్చరల్ సెక్రెటరీ చిర్ర సుమన్ శర్మ, ప్రధాన సలహాదారులు షామీర్పేట వినోద్ రెడ్డి, కమిటీ సభ్యులు కాలనీవాసులు వినాయక భక్త బృందం తదితరులు పాల్గొన్నారు,

## గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్,ఆగస్టు 31 ( నమస్తే హైదరాబాద్):** గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పలు కాలనీలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
నాగలక్ష్మి నగర్ కాలనీ, హెచ్ బి .కాలనీ డివిజన్ లక్ష్మి నగర్ కాలనీ, ఓల్డ్ మల్లాపూర్ %బాజ% బస్తీ,
మర్రిగూడెం,మల్లాపూర్ మెయిన్ రోడ్ ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ శేఖర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

## రామంతపూర్ డివిజన్ లో పలు గణనాథులను దర్శించుకున్న రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగల సంతోష్ గుప్తా





**ఉప్పల్, ఆగస్టు 31 ( నమస్తే హైదరాబాద్):** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రామంతపూర్ డివిజన్ లోని ఇందిరానగర్. రాజేంద్రనగర్.భరత్నగర్ కాలనీ, శ్రీరామ కాలనీ, సింధూర్ కాలనీ, కెసిఆర్ కాలనీ, శారద నగర్ లలో పలు గణనాథులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రామంతపూర్ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు, సుఖ సంతోషాలతో వారు వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల కమిటీ నిర్వాహ సభ్యులు శైలేందర్, బొడ్డుపల్లి ఆనంద్, శ్యామ్, దయాకర్, ప్రశాంత్ టోనీ.నవీన్ కుమార్.నాయం,బిజెపి నాయకులు తమ్మలి రవి, దర్శనాల సుధాకర్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పలుగుల అంజయ్య పటేల్, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

### – ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ ఆధ్వర్యంలో





**ఉప్పల్, ఆగస్టు 31 ( నమస్తే హైదరాబాద్):**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు గారి పిలుపుమేరకు ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రధాన రహదారి వెంకటేశ్వర టెంపుల్ కమాన్ వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ బీహార్ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ దివంగత మాతృమూర్తి పై అనుచిత వ్యాఖ్యాలు చేసినందుకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మారినేని ఫణీంద్ర మాట్లాడుతూ రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ కన్వీనర్ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, కోశాధికారి దువ్వల రమేష్, ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు మీసాల జంగయ్య , చోలేటి బ్రహ్మచారి , తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , ఆడెపు రమేష్ , ఆకుల రిషికేష్ , గుండె పునీందర్ , గురువయ్య , వెంకట్, జయరాం, నిశాంత్, అరుణ్, రవితేజ, సాయి, రాజు, అభిరామ్, అనిల్, రాము, స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్, చిలుకానగర్ డివిజన్లలో వినాయక పూజ లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, ఆగస్టు 31 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ,చిలకనగర్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిలకనగర్ డివిజన్ హస్మత్ నగర్ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో,చిలకనగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీలో కురుమ సంఘం అధ్యక్షుడుగొరిగ ఐలయ్య గారి ఆధ్వర్యంలో,చిలకనగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ అమరేందర్ ఆధ్వర్యం లో,ఉప్పల్ బాగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణం లో ఉప్పల్ బాగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,ఉప్పల్ బాగాయత్ హెచ్ఎండిఏ పార్క్ స్థలం లో వోనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,ఉప్పల్ బాగాయత్ ఆరంజ్ ఆర్థో అపార్టుమెంట్స్ లో,పంగ స్వరూప్ రెడ్డి కాలనీ, భారత్ నగర్ గాజుల గౌరేష్ ఆధ్వర్యం లో,సంజన మాలతి అపార్ట్మెంట్స్,గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,కావేరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు పాల్గొన్నారు.





# గణనాధుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న శ్రీ పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానంద స్వామి, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు





**ఉప్పల్, ఆగస్టు 31 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద కొలువుదీరిన హెూమ గుండాల వద్ద కాలనీవాసుల చేతుల మీదగా లక్ష్మీ గణపతి హెూమ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం కాలనీవాసులు వినాయకునికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో శ్రీ పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానంద స్వామి , జొన్నవిత్తుల రామలింగేశ్వర స్వామి , ఐ ఫోకస్ గురువు వాసు దేవ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సోదరులు బండారి నీలం రెడ్డి , ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ మేకల అనల హనుమంత్ రెడ్డి ,ఉప్పల్ గ్రామ పుర ప్రముఖులు బీ గోనె అర్జున్ రెడ్డి , జెట్ట సుధాకర్ , షామీర్పేట్ యాదిరెడ్డి , షామీర్పేట్ ధర్మారెడ్డి , మేకల వెంకట్ రెడ్డి , వెంకటయ్య గౌడ్ , రామ్ రెడ్డి , మేకల శ్రీనివాస్ రెడ్డి , భద్రారెడ్డి , అంజి రెడ్డి , వేణుగోపాల శర్మ , ప్రేమ్ సాగర్ రెడ్డి , నర్సింగరావు , రామకృష్ణ , వినోద్ రెడ్డి ,శాంతినాథ్ మార్బుల్స్ కేశవ్ పటేల్ ,

బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉప్పల్ భగాయత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అదేవిధంగా అసోసియేషన్ వారు నిర్వహించిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపాకటాక్షాలు పొందడం జరిగింది.

# జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




**పోచారం ఆగస్టు 31 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలోని కేఎల్ మహేంద్ర నగర్ కాలనీలో జైశ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నదాన కార్యక్రమానికి కాలనీవాసులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఈ కార్యక్రమంలో వికలాంగుల సకలాంగుల కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి యం శ్యాం కుమార్, కోశాధికారి జింకల యాదగిరి, వైస్ ప్రెసిడెంట్ పి ఎల్లయ్య, సంయుక్త కార్యదర్శి ఎం మైసయ్య, రాజు గౌడ్, జైశ్రీరామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, పోతగాని గోపాల్ గౌడ్





**ఉప్పల్, ఆగస్టు 31 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ లోని వివిధ కాలనీ లలో గణేష్ మండపాలు సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,డివిజన్ అధ్యకుడు కొమ్మగల్ల నవీన్, సినియర్ నాయకులు రాజిరెడ్డి, గందమల్ల గోపి,మోర నర్సింహారెడ్డి, రమేష్, సురేందర్ స్వామి, శేఖర్ గుప్తా,వేణుగోపాల్,దయాగౌడ్, ఉదయ్ కిరణ్ రెడ్డి,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాని, కళావతి, అసోసియేషన్ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు,మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బైరు రమాదేవి రాములు గౌడ్



**పోచారం ఆగస్టు 31 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాద్రి టౌన్షిప్ కాలనీలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించిన మాజీ సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్. రాములు గౌడ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని అన్నదానం కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ ను దగ్ధం చేసిన బీజేపీ శ్రేణులు



**ఘట్కేసర్ ఆగస్ట్ 31 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్ పిలుపుమేరకు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి నాయకులు. బీహార్ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ తల్లినీ అసభ్య పదజాలంతో దూషించడంనీ తీవ్రంగా ఖండించి, ఇది కేవలం ప్రధానమంత్రిని అవమానించడమే కాదు, భారతదేశంలో ఉన్న ప్రతిఒక్క మాతృమూర్తుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న అసభ్య దృక్పథాన్ని స్పష్టం చేస్తుందని అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి చెల్లాక శ్రీధర్, మహిళా మోర్చా మాధవి, భూత అధ్యక్షులు మమతా శర్మ, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విహారిక కాలనీ, ఓం విహార్ కాలనీ, మారుతీ నగర్, సాయి ప్రియ నగర్,పంచవతి, కాలనీ, కాకతీయ నగర్ కాలనీ, శ్రీ నిలయం అపార్ట్మెంట్, మందడి ఎలీట్ మరియు సేవ్ హాస్పిటల్ నందు గణనాథుని ఐదవ రోజు పూజ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని గణపతి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమములను ప్రారంభించి, భక్తులకు అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాలనీ అధ్యక్షకార్యదర్శులు ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, పెద్దలు, మహిళలు తదితరులు భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదలు స్వీకరించారు.






# వినాయక చవితి పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలి

## వివిధ రూపాలలో కొలువుతీరిన వినాయకులు

## ప్రత్యేక పూజలు చేసిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) :** ఊరువాడ గణేష్ మహారాజ్ కి జై అంటూ వివిధ రూపంలో భక్తులకు కనువిందు దేవరుప్పుల మండలంలోని పెద్దమడూర్, ధరావత్ తండా , ధర్మ గడ్డ తండా, సీతారాంపురం, కామారెడ్డి గూడెం ,దేవరుప్పుల, గ్రామాలలో గణేష్ నవరాత్రిత్సవాలకు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై. కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, వినాయకుని కి పూజలు చేయడం వల్ల కష్టాలు తొలగిపోతాయని. వినాయక చవితి పండుగను ప్రజలంతా భక్తుశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. ప్రజలందరూ గణేష్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు, జ్ఞానం శ్రేయస్సు అదృష్టానికి స్వరూపుడుగా వినాయకుడిని కొలుస్తున్నామని తెలిపారు, ఆయన ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలని కోరారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న , ధర్మారెడ్డి, తోటకూరి పాండుకృష్ణ, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కొంగారి ఉమేష్, మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ , ఎస్సీ సెల్ మండల ఇనుముల నాగరాజు, బిసి సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్, దుద్దుల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడపల్లి రవి, బోనగిరి యాకస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ

## సాహసక్రీడలు - కేవీ ఎన్ ఎఫ్ సి



**ఘట్ కేసర్ ఆగస్టు 29 (నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పి.ఎం. శ్రి కేంద్రీయ విద్యాలయ ఎన్.ఎఫ్.సి. నగర్, ఘట్‌కేసర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించిన సైకిల్ ర్యాలీలో 33 మంది విద్యార్థులు (స్కౌట్స్ %డ% గైడ్స్, ఎన్.సి.సి. విద్యార్థులు, ఇతరులు)తో పాటు ప్రిన్సిపాల్ సహా 12 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
ర్యాలీ ద్వారా ఆరోగ్యం, క్రమశిక్షణ, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు. విద్యార్థులు రాక్ క్లైంబింగ్ వంటి సాహస క్రీడల్లో పాల్గొని ధైర్యం, ఆత్మవిశ్వాసం, జట్టు భావనలను పెంపొందించుకున్నారు.
అలాగే, విద్యార్థులు సమీపంలోని పిట్టల ఆర్గానిక్ ఫారంను సందర్శించారు. అక్కడ సేంద్రీయ సాగు ప్రయోజనాలు, రసాయన రహిత ఆహారం ప్రాముఖ్యత, పర్యావరణహిత జీవన విధానం గురించి నేర్చుకున్నారు. ఈ సందర్శన విద్యార్థులకు పర్యావరణం పట్ల ప్రేమను పెంపొందించింది.
ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయి అని, శారీరక దృఢత్వం, సాహసస్ఫూర్తి, పర్యావరణ బాధ్యతా భావాలను పెంపొందిస్తాయని తెలిపారు.
ఈ కార్యక్రమంతో విద్యార్థులందరిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# రెడ్డి సంఘం అధ్యక్షుడిగా చందుపట్ల వెంకటరెడ్డి ఎన్నిక



**ఘట్కేసర్ ఆగస్టు 31 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ రెడ్డి సంఘం ఎన్నికల అధికారి కొమ్మిడి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో 182 ఓట్లతో అధ్యక్షుడిగా ఎన్నికైన చందుపట్ల వెంకటరెడ్డి, జనరల్ సెక్రెటరీగా కొమ్మిడి శివప్రసాద్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా కంభం లక్ష్మారెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలియజేశారు.
నూతన అధ్యక్షునిగా ఎన్నికైన చందుపట్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ నాకు సహకరించి నాపై నమ్మకం ఉంచి ఓట్లు వేసిన ప్రతి రెడ్డి కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు, రెడ్డి సంఘం అభివృద్ధి కొరకై అహర్నిశలు పాల్పడతానని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం

గణేశ్‌నగర్, ఆగస్టు 31 పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడంపై కాంగ్రెస్ నగర అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్‌లో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందన్నారు. అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కొరివి అరుణ్‌కుమార్, సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, సయ్యద్ కమురొద్దీన్, చర్ల పద్మ, కుర్ర పోచయ్య, షబానా మహమ్మద్, అస్తపురం తిరుమల, నెల్లి నరేష్, పెద్దిగారి తిరుపతి, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, మిరాజ్, షెహన్నా, చింతల కిషన్, చర్ల లింగయ్య, బారి, బషీర్, లింగమూర్తి, ఫహాద్, అజీం, తాళ్లపల్లి శ్రీకాంత్, అంజయ్య, సాయిరాం ఖలీల్, శిల్ప పాల్గొన్నారు.



# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానం కార్యక్రమం నిర్వహించిన గిరి కత్తుల రాకేష్





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రంలోని ఆర్టీసీ బీసీ కాలనీ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా. ఆదివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించిన గిరి కత్తుల రాకేష్, ఈ సందర్భంగా మాట్లాడుతూ, గణేష్ నవరాత్రులలో కుటుంబ సమేతంగా వచ్చి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల ప్రజలకు ఆ భగవంతుడు చల్లని దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని అన్నారు, గణపతికి ప్రత్యేక పూజలు చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు, వారితో పాటు గణేష్ కమిటీ సభ్యులు గొడిశాల శ్రీనివాస్, పాలకుర్తి వెంకన్న, రెడ్డి రాజుల కిష్టయ్య, అఖిల్ రెడ్డి, నవీన్, భక్తులు అధిక సంఖ్యలో, కార్యక్రమంలో, పాల్గొన్నారు,

# డాక్టర్ రామలక్ష్మణ్‌కి ఉత్తమ క్రీడా పరిపాలకుడు - 2025 అవార్డు..

## ఆరెంజ్ వరల్డ్ రికార్డ్ సత్కారం
## శుభాకాంక్షలు తెలిపిన అచ్చంపేట, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఇంటర్ 1996-98 మొదటి బ్యాచ్ విద్యార్థులు..



**నమస్తే హైదరాబాద్:** తెలంగాణ సోషియల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (%యాెఔ=జు×యా%) లో స్పోర్ట్స్ ఆఫీసర్ %డ% ఫిజికల్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్న డాక్టర్ జె. రామలక్ష్మణ్ క్రీడా అభివృద్ధి మరియు విద్యార్థుల సాధికారతలో విశేష కృషి చేసి, ప్రతిష్ఠాత్మకమైన ఆరెంజ్ వరల్డ్ రికార్డ్ "ఉత్తమ క్రీడా పరిపాలకుడు %-% 2025" అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అచ్చంపేట, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఇంటర్ 1996-98 మొదటి బ్యాచ్ విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.
రామలక్ష్మణ్ సార్ తమపై తమకు ఉండవలసిన విశ్వాసాన్ని ఆనాడు నేర్పడం వల్లనే ఇప్పుడు ఈ స్థితిలో ఉన్నామని గుర్తుచేశారు. ఏడు సంవత్సరాలకు పైగా అంకితభావంతో సేవలందిస్తున్న డాక్టర్ రామలక్ష్మణ్ వెనుకబడిన వర్గాల విద్యార్థులకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకునే అవకాశాలను కల్పించారు.
అకాడమిక్ అర్హతలు: %ాప్ట్ర.ఐ., వీూప్ట్రఅశ్రీ., వీూ.జుూ., దీ.జుూ., వీ.ూఎ%. వంటి పలు విద్యా అర్హతలతో పాటు, డాక్టర్ రామలక్ష్మణ్ గారు క్రీడా రంగంలో కొత్త మార్గదర్శకాలు చూపారు. ఆయన ఆధ్వర్యంలో 28 ప్రత్యేక క్రీడా అకాడమీలు స్థాపించబడ్డాయి. వీటి ద్వారా వేలాది మంది విద్యార్థులు సుశ్రుతంగా శిక్షణ పొంది ప్రతిభ కనబరుస్తున్నారు. ఆయన మార్గదర్శకత్వంలో ఇప్పటివరకు 300కి పైగా పోటీలు, టోర్నమెంట్లు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

విద్యార్థుల విజయాలు:
- అంతర్జాతీయ స్థాయిలో: 34 మంది క్రీడాకారులు తయారు చేసి, వారు 2 బంగారు, 3 వెండి, 3 కాంస్య పతకాలు సాధించారు.
- జాతీయ స్థాయిలో: 279 బంగారు, 130 వెండి, 196 కాంస్య పతకాలు గెలిచారు.
- రాష్ట్ర స్థాయిలో: 1,053 బంగారు, 747 వెండి, 560 కాంస్య పతకాలు సాధించారు.
- గోల్ఫ్‌లో మాత్రమే 79 సౌత్‌జోన్ పతకాలు దక్కాయి.

అలాగే, ఆయన 25 ఎన్సిసి యూనిట్లను విజయవంతంగా నిర్వహించి, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వం, సామాజిక సేవా స్పృహను పెంపొందించారు. %ూాయూ, ఝూూ, ా+ఖీ×% సంస్థలతో భాగస్వామ్యం ద్వారా క్రీడా వసతులు మరియు శిక్షణా అవకాశాలను విస్తరించారు.

అవార్డులు %డ% సత్కారాలు:
- నాగర్‌కర్నూల్ జిల్లా ఉత్తమ ఫిజికల్ డైరెక్టర్ (2016-17)
- రాష్ట్ర ఉత్తమ ఫిజికల్ డైరెక్టర్ (2019)
- భారత జ్యోతి అవార్డు (2017)
- బెస్ట్ టీచర్ ఆరెంజ్ వరల్డ్ రికార్డ్ అవార్డు (2024)
- బెస్ట్ స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేటర్ ఆరెంజ్ వరల్డ్ రికార్డ్ అవార్డు (2025)

వ్యక్తిగత నేపథ్యం:
మహబూబ్‌నగర్ (ప్రస్తుత నాగర్‌కర్నూల్ జిల్లా) పోలిసెట్టిపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ రామలక్ష్మణ్ గారి జీవన ప్రయాణం వెనుకబడిన వర్గాల విద్యార్థులను క్రీడల ద్వారా సాధికారత కల్పించాలనే దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది. ఆయన తపన, దూరదృష్టి అనేకమంది భవిష్యత్ ఛాంపియన్లకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

# కల్వకుర్తి పట్టణంలో ఫుట్ పాత్ ల కబ్జా వాహనాలను . పార్కింగ్ వారి సొంత సామాగ్రి రోడ్లపై పెడుతున్న వైనం....

**పట్టించుకోని మున్సిపాలిటీ సంబంధిత అధికారులు....**
**పాదాచారులకు తప్పని తిప్పలు....**
**ప్రమాదం జరుగుతుంది అని తెలిసి కూడా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్న.... సంబంధిత అధికారులు....**




**నమస్తే హైదరాబాద్ :** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో ఎన్నో రోజులుగా రోడ్లు మొత్తం కబ్జా చేసి కార్లు. బైక్లు .డోజర్లు. టిప్పర్లు .కట్టెలు. వెల్డింగ్ సామాన్ వంటి సామాగ్రి. వంటి వస్తువులను వాహనాలను పెట్టి పాదాచార్లకు ఇబ్బంది కలిగిస్తున్న షాపింగ్ మాల్ లు. హాస్పిటల్స్ కిరాణా షాపులు వెల్డింగ్ షాపులు హోటల్ బేకరీలు బట్టల షాపులు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ బిర్యాని సెంటర్లు టీ టైం ప్రేమవాచారి తదితర వంటి వద్ద వాహనాలు నిలిపి పాదాచార్లకు ఇబ్బందికరంగా మారిన వ్యాపారస్తులు. ప్రధాన చౌరస్తాలలో బ్యాంకుల వద్ద కూడా ఇదే సమస్య తలనొప్పిగా మారింది. దీనికి తోడు ఇటీవలనే గవర్నమెంట్ హాస్పిటల్స్ రిలయన్స్ స్మార్ట్ పక్కన ఏకంగా నడిబొడ్డున కల్వకుర్తిలోనే జనతా వైన్స్ సెట్టింగ్ షాప్. పెట్టడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది కనీసం నియమ నిబంధనలు కూడా ఎక్స్ఎన్ శాఖ కానీ స్థానిక పోలీసులు కానీ మున్సిపాలిటీ అధికారులు కానీ పట్టించుకోని వైనం మరి ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారో వారికే తెలియాలి అంటున్న కల్వకుర్తి ప్రజలు. కనీసం అధికారుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకువచ్చిన చలనం లేదని పాదాచార్లు అంటున్నారు. ఇష్టానుసారంగా కల్వకుర్తిలో వ్యవహరిస్తున్న వ్యాపారస్తులు ఫుట్పాతులను కబ్జా చేసి ఇష్టానుసారంగా పార్కింగ్ చేసి వాహనాలను నిలపడంతో ప్రమాదాలు మెండుగా జరిగే అవకాశాలు లేకపోలేదు. ఇటీవల ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదు పోలీస్ వారు అప్పుడప్పుడు తనిఖీ చేస్తున్నారు కానీ ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉంది. వీటికి తోడు సిగ్నల్ జంప్. అలాగే నిరుపయోగంగా ట్రాఫిక్ రూల్స్ షెల్టర్ ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ సిబ్బందికి కూర్చోవడానికి ట్రాఫిక్ షెడ్ యాడ్స్ అడ్డగా మారింది. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వాటికి పోస్టర్స్ పెట్టి ఏదోచ్ఛగా యాడ్స్ ని ఎంకరేజ్ చేస్తున్నారు. అసలు ట్రాఫిక్ రూల్స్ ఎక్కడ పాటిస్తున్నారు అంత శూన్యంగా వ్యవహరిస్తున్నారు ప్రమాదాలు జరుగుతున్న కూడా పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం వినాయక చవితి వినాయక చవితిలో ప్రతి గల్లీలో వినాయకుని పెట్టడం వల్ల వానలు 99% రోడ్లపైనే వెళుంటాయి ఇలా వాటిని చూసి ముందుకెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మరి ట్రాఫిక్ రూల్స్ నియమ నిబంధనలు ఎక్కడ ఉన్నాయి? ఎవరు పాటిస్తున్నారు ఓన్లీ ప్రకటనలకు పరిమితమైన అధికారుల మున్సిపాలిటీ అధికారుల వ్యవహారం. ప్రజలకు. పాదాచార్లకు ఇబ్బందికరంగా ఉంది అంటూ. కల్వకుర్తి పట్టణంలోని పాదాచార్యులు కబ్జా చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారు.ఏదేమైనా కల్వకుర్తిలో ఇలా కబ్జా చేస్తూ ఫుట్ పాత్ ల మీద కబ్జా పార్కింగ్ లేకున్నా పార్కింగ్ చేస్తున్న ఇష్టానుసారైనా వవరిస్తున్న వారిపై చర్య తీసుకోవాలి అని ప్రజలు స్థానికంగా ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదు కాబట్టి జిల్లా అధికారులైన స్పందించి వీటిపై చర్య తీసుకోవాలని కోరుతున్నారు.

# వాలీబాల్ కోర్ట్‌లో మొదలైన గొడవ.. ఇంటికొచ్చేసరికే..

రోజురోజుకూ మానవసంబంధాలు మంటగలుస్తున్నాయి. క్షణికావేశంలో కొందరు వ్యక్తులు బంధాలు, బంధుత్వాలను మరిచి విచక్షణారహితంగా హత్యలకు పాల్పడుతున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే పార్వతీపురం మన్యం జిల్లాలో వెలుగు చూసింది. చిన్నపాటి మనస్పర్ధలతో సమీప బంధువులే ఒక 19 ఏళ్ల యువకుడిని అతి కిరాతకంగా హత్య చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో ఘటనపై కేసు నమోదు చేసుకన్న పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు

5,6లో

# తూ తూ మంత్రంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎలక్షన్ కమీషన్ సమావేశం.

**తప్పులతడకగా ఓటరు లిస్టు.**

**నామమాత్రంగానే రాజకీయ పార్టీలతో సమావేశం.**

**స్థానికంగా లేని వారిని తొలగించే అధికారం మాకు లేదని దాటవేత.**



**నమస్తే హైదరాబాద్ :** పదేళ్లక్రితం చనిపోయిన వారి పేర్లు ఇంకా ఓటరు లిస్టులో రావడం ఎన్నికల పర్యవేక్షకుల నిర్లక్ష్యానికి నిదర్శనం.
ఏ ప్రాతిపదికన వార్డుల విభజన చేశారో సరియైన వివరణ లేదు.
నూతన ఓటర్ల నవోదుకు అవకాశం ఇవ్వకపోవడం సరియైన అవగాహన కల్పించకపోవడం శోచనీయం.
బిఆర్ఎస్ పార్టీ పక్షాన తప్పులతడకగా ఉన్న ఓటరు లిస్టు పై సమగ్ర పరిశీలన చేయాలని డిమాండ్.
కోదాడ మండల పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు సిద్ధమవుతున్న తరుణంలో భాగంగా ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిన మండల స్థాయి రాజకీయ పార్టీల సమావేశం నామమాత్రంగా ఉందని పేరుకే సమావేశం తప్ప అక్కడ తెలియజేసిన అభ్యంతరాలకు పరిష్కారాలు మాత్రం కావడం లేదు.ఏ గ్రామంలో చూసినా తప్పుల తడకగా ఉన్న ఓటరు లిస్టు. స్థానికంగా లేని వారు ప్రతీ గ్రామంలో 100 నుండి 200 మంది ఉండడం, పదేళ్ల క్రితం చనిపోయిన వారు కూడా నేటికీ ఓటరు లిస్టులో ఉ ండడం,18ఏళ్ళు నిండిన వారిని ఇంకా ఓటరుగా నమోదు చేసుకోవడానికి అవకాశం లేకపోవడం, ఏ ప్రాతిపదికన వార్డుల విభజన చేశారో తెలపకపోవడం ఇవన్నీ చూస్తుంటే ఏదో నామమాత్రంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని స్పష్టమవుతుంది.ఇప్పటికైనా ఎలక్షన్ కమీషన్ ప్రత్యేక చొరవ చూపి నూతన ఓటర్లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, ఓటరు లిస్టు సవరణ చేసి ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో చిమిర్యాల మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్,కార్మిక శాఖ మండల అధ్యక్షులు కోళ్లూరి వెంకటేశ్వర్లు, మండల నాయకులు కంబాల జగ్గయ్య,మోహన్ సాయి, శెట్టి నరేష్,గూడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవం సెప్టెంబర్ 5న కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ సమితి





**నమస్తే హైదరాబాద్ :** ఓం గణపతియే నమఃజై బోలో గణేష్ మహారాజ్ కీ జై కోదాడ నియోజకవర్గ గణేష్ నిమజ్జనం కమిటీ సభ్యులకు తెలియజేయునది ఏమనగా 05-09-2025 నాడు నిమజ్జనఇన్ పండితుల సూచనల సలహాలు మేరకు మరియు ధర్మవద్దంగా కూడా సెప్టెంబర్ 5వ తేదీ శుక్రవారం నాడు గణేష్ నిమజ్జనాన్ని చేసుకోవాల్సిందిగా కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ సమితి కోరుకుంటుంది . ఎందుకు అనగా
ఏడవ తారీఖున చంద్రగ్రహణం ఉన్నది. కాబట్టి ఆరో తారీకు ఉదయం 11 గంటలనుండి గ్రహణ వెద్ద (గ్రహణ శూల) ఉంటుంది . వేద పండితులు సూచించడంతో ఆరోజు ఉదయం 11:00 గంటలకు కల్లా నిమర్జనం అవ్వటం అసాధ్యం కాబట్టి కోదాడ లో వేద పండితులకు గురుతుల్యులు శ్రీ వావిరాల లక్ష్మి నారాయణ శాస్త్రి గారి సూచనలు, సలహాల మేరకు ఈ నిర్ణయాన్ని గణేశుని భక్తులందరికీ తెలియజేయడం జరుగుతుంది.
అందరూ కూడా గురువారం రోజునే అనగా 4వ తారీఖు సెప్టెంబర్ రోజునే సాయంత్రం పూట వినాయకుని పూజ అనంతరం స్వామివారిని కదిలించి, శు క్రవారం రోజున 05.09.25 న నిమర్జనం చేయవలసిందిగా కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ
కోరుకుంటున్నది . కావున గణేష్ విగ్రహ మండప నిర్వహక కమిటీల వారు ఇట్టి నిర్ణయానికి కట్టుబడి నియోజకవర్గ గణేష్ ఉత్సవ సమితికి మరియు అధికారులకు సహకరించవలసిందిగా కోరుచున్నాము.
ఇట్టి కార్యక్రమంలో రాజశేఖర్ శర్మ గారు, కృష్ణ చైతన్య గారు, జశ్వంత్ శర్మ గారు, చిన్న రామప్పయ్య గారు, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కనగాల నారాయణ , నూనె సులోచన , బోలిశెట్టి కృష్ణయ్య గ, వేలుఓలు చిట్టిబాబు, మండపనిర్వాహకులు బత్తినేనిఅఖిల్, ,యాదనవీన్ ,మేళ్లచెరువు హనుమంత రావు , నాగేశ్వరరావు, గ, బొమ్మ కంటి నాగేశ్వరరావు , రాజేష, రాకేష్ , కొమ్ము రాంబాబు , జమ్ముల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .
భవదీయుడుకనగాల నారాయణ , అధ్యక్షులు కోదాడ నియోజకవర్గం గణేష్ ఉత్సవ సమితి.

# అనంత పద్మనాభస్వామి అవతారంలో వినాయకుడు..

పార్వతీపురం మన్యం జిల్లాలో ఏర్పాటుచేసిన అనంత పద్మనాభస్వామి గణనాధుడు విగ్రహం అందరినీ ఆకర్షిస్తుంది. పార్వతీపురం పట్టణంలోని మోటుపర్తి వారి వీధిలో గణేశ నవరాత్రి వేడుకలు ఘనంగా సాగుతున్నాయి. కమిటీ సభ్యులు ఈ ఏడాది వినూత్న ఆలోచనతో అనంత పద్మనాభ స్వామి రూపంలో గణపయ్యను ప్రతిష్ఠించారు. పద్మనాభ స్వామి ఆలయంలో ఉన్న నేలమాలిగల నమూనాను ప్రతిబింబించేలా మండపాన్ని తీర్చిదిద్దారు. ఆరు గదుల ఆకృతిలో మండపం నిర్మాణం చేసి, ఒక గదిలో నాగబంధం బిగించారు. మిగతా గదుల్లో వజ్రాలు, వైడూర్యాలు, బంగారు ఆభరణాల రూపకల్పనతో ఆకట్టుకునేలా అలంకరించారు. విశిష్టమైన రూపంలో దర్శనమిస్తున్న అనంత పద్మనాభ స్వామి గణపయ్యను చూడటానికి స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి సైతం భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. అనంత పద్మనాభస్వామి గణపయ్య విగ్రహం దగ్గర భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. గణనాథుడి విభిన్న రూపం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తుతోంది. కమిటీ సభ్యులు తయారు చేసిన ఈ వినూత్న మండపం, గణపయ్య ప్రతిష్ట స్థానికులకు ఆకర్షణగా నిలిచింది. భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ విభిన్న రూపంలోని గణపయ్యను చూడటమే తమ అదృష్టంగా భావిస్తున్నారు భక్తులు. ఇప్పటివరకు ఎన్నో రూపాల్లో గణనాథుడిని చూశాం, కానీ ఈసారి ఇలాంటి పద్మనాభ స్వామి రూపంలో చూడటం ఒక అపూర్వ అనుభూతి అని అంటున్నారు భక్తులు. ఈ ప్రత్యేక గణపయ్య ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లాకే విశేష ఆకర్షణగా మారింది.

# ఎరువుల దుకాణాలను పరిశీలించిన రత్నబాబు, జగ్గారావు





ఓం గణపతియే నమఃజై బోలో గణేష్ మహారాజ్ కీ జై పెదకూరపాడు మండలంలోని పలు గ్రామాలలో ఎరువుల దుకాణాలను పెదకూరపాడు మండల 75 తాళ్లూరు సొసైటీ చైర్పర్సన్ ఏటుకూరి రత్న కుమారుతో కలిసి శనివారం పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు సందర్భంగా జగ్గారావు ఎరువుల నిల్వలు,, ఇ పాస్ మెషిన్ లో నిల్వలు, కొనుగోలు, అమ్మకం బిల్లులను పరిశీలించి ఎరువులు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లు ఇచ్చి రైతు సంతకం తీసుకోవాలని, ఎరువులు గరిష్ట చిల్లర ధరకు మించి అమ్మరాదని అలా జరిగిన ఎరువుల దుకాణాన్ని ఎరువుల నియంత్రణ చట్టం 1985, నిత్యావసర చట్టం 1955 ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడతాయని కఠినంగా డీలర్స్ ని హెచ్చరించారు. గ్రామ రైతు సేవా కేంద్రాల ద్వారా రానున్న 2-3 రోజులలో ఎరువులు పంపిణీ చేయబడతాయని తెలిపారు తదుపరి ఇ పంట నమోదు పై సిబ్బంది కి పలు సూచనలు చేసి పంట నమోదు వాస్తవ సాగుదారులకు మాత్రమే, సాగు చేసిన పంటలు మాత్రమే నమోదు చెయ్యాలి అని సిబ్బందిని ఆదేశించారు

---

తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మక్కువ మండలం లోవరకండి అనే గ్రామంలో సాగరపు ఆదినారాయణ సాగరపు దమయంతి సమీప బంధువులు. ప్రక్కప్రక్క ఇళ్ళలోనే నివాసం ఉంటున్నారు. సాగరపు శివందొర అలియాస్ ఆదినారాయణ పెయింటింగ్ పనులు చేసుకుంటూ కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. అతనికి భార్య హేమలతతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆ ప్రక్క ఇంట్లోనే సాగరపు దాళందొర, అతని భార్య దమయంతి తన ఇద్దరు కుమారులు వెంకటరమణ, కార్తీక్‌లతో నివసిస్తున్నారు.
శివందొర తన ఇంటి దగ్గర మొక్కలు, బీరకాయ పందిళ్లు పెంచుకుంటుండగా వాటిలోకి దమయంతికి చెందిన ఆవులు వస్తున్నాయన్న కారణంగా గత కొన్ని రోజులుగా ఇరు కుటుంబాల మధ్య తరుచూ వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఈ నెల

# దివ్యాంగుల పిల్లల నూతన స్కూల్ బిల్డింగ్ శంకుస్థాపన- కీసర సంతోష్ రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండల కేంద్రంలో దివ్యంగుల కొరకు కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి పద్మావతి రెడ్డి గారు మంజూరు చేసిన ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం నూతన స్కూల్ బిల్లింగ్ కు శంకుస్థాపన చేసిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి గారు. ఇట్టి కార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఇదయ్య గౌడ్, మండల నాయకులు మామిడి వెంకటేశ్వర్లు గౌడ్, గుండ్ల లక్ష్మ రెడ్డి, చెరుకుపల్లి యల్లయ్య, సామ రం రెడ్డి, కారింగుల కనకయ్య, గడ్డం రం రెడ్డి, బొడ్డు నర్సయ్య చిరంజీవి మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాపై అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న - కీసర సంతోష్ రెడ్డి.



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండల కార్యాలయంలో ముసాయిదా ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల ముసాయిదాపై చర్చించారు. పోలింగ్ బూత్లు, వార్డుల వారీగా ఓటర్ల ముసాయిదా జాబితాను వివరించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా మీ యొక్క గ్రామ మరియు మండల అధికారులకు తెలియజేయాలని కోరారు.

# దాతలను సన్మానించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు



**నమస్తే హైదరాబాద్ :**అన్నదానం పుణ్య కార్యమని గోపయ్య అన్నపూర్ణ నగర్ గణేష్ ఉత్సవం కమిటీ నిర్వాహకులు అయినాల ఉపేందర్ రావు అన్నారు శనివారం గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యుల దాతల సహకారంతో పూజా కార్యక్రమాలు వేద పండితుల చేత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని వారన్నారు అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లడ్డు పాట పాడిన కమిటీ సభ్యుడు గంగరాజు కుటుంబానికి లడ్డును కమిటీ నిర్వాహకులు అయినాల ఉపేందర్ రావ్ చేతుల మీదుగా అందజేశారు అదేవిధంగా విగ్రహ దాత కందిబండ వెంకన్న అన్నదాత వేమూరి వెంకట కృష్ణ మర్రి ఎర్రయ్య గుగులోతు సత్య నాయక్ ఎత్తపు యశ్వంత్ కొండ రాంబాబు లను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు అయినాల ఉపేందర్రావ్ నిగిడాల వెంకట సీతారామయ్య పాయిలి లక్ష్మీనరసయ్య కన్నెబోయిన నాగేశ్వరరావు సుధా ప్రకాష్ కొట్టం శ్రీను వేమూరి మధు కన్నెబోయిన కన్నయ్య సీజర్ల సత్యనారాయణ బాలమషి రాజేందర్ దేవరంగుల ఆంజనేయులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు తోట రమేష్ పాయిలి శ్రీనివాసరావు మేకల గంగరాజు ఎడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.కే.యూ ప్రాంగణంలో " స్వర్ణంధ్ర - స్వచ్ఛంధ్ర ర్యాలీ "....




**నమస్తే హైదరాబాద్ :** ,,ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణం లో " స్వచ్చాంధ్ర - స్వర్ణఆంధ్ర" కార్యక్రమం ద్వారా అపరిశుభ్ర వాతావరణాన్ని తొలగించడం తోబాటు పరిశుభ్రత - పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యతను కల్పించి యూనివర్సిటీ ప్రాంగణాన్ని అత్యంత పచ్చదనంగా తీర్చి దిద్దుతామని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలా మణి అన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తదితరుల సూచన మేరకు శనివారం ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రొఫెసర్ నిర్మలామణి మాట్లాడుతూ మొక్కలను అధికంగా పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలిని అందిస్తాయని అంతే కాకుండా యూనివర్సిటీ పరిసరాలు పచ్చదనంతో, పరిశుభ్రంగాను, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ నగరాలు,పట్టణాలు, గ్రామాలు అనే తారతమ్యం లేకుండా, వయస్సు తో సంబంధం లేకుండా అన్ని ప్రాంతాలలో అపరిశుభ్ర వాతావరణాన్ని తొలగించడం కోసం కృషి చేయాలని,.మొక్కలను నాటడం ద్వారా హరిత వనాలను అభివృద్ధి చేయ వచ్చునని ఆమె పేర్కొన్నారు. ఈ ర్యాలీలో పాల్గొన్న బోధన, బోధనేతర ఉద్యోగులు, విద్యార్థులను ఉద్దేశించి ఓ.ఎస్డి ప్రొఫెసర్ జి.రాజమోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సోమ శేఖర, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి చెందిన బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే లు ఇంటూరి, కాకర్ల



**నమస్తే హైదరాబాద్ :** కందుకూరు రూరల్ ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు, ఉదయగిరి ఎం ఎల్ ఏ కాకర్ల సురేష్ సబ్ కలెక్టర్ దామెర హిమ వంశిని సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారంమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గం లోని పలు సమస్యలపై ఎమ్మెల్యే ఆయన చర్చించారు.

## మహిళలకు ప్రభుత్వ ప్రోత్సాహం

మార్టూరు, ఆగస్టు 30 ఆర్థికంగా ఎదిగేందుకు మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు అద్భుతాలు చేస్తారని నమ్మిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో స్త్రీశక్తి విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. సూపర్ సిక్స్ పథకంలో హామీని నెరవేర్చేందుకు నెలకు ప్రభుత్వానికి రూ.162 కోట్ల భారం పడుతున్నప్పటికీ ఈ నెల 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం ప్రారంభించిందన్నారు. అంతేగాకుండా తల్లికి వందనం అంటూ బిడ్డల భవిష్యత్తు బంగారం కావాలనే ఉద్దేశ్యంతో వారి ఖాతాలో డబ్బులు జమచేసిందన్నారు. అదేవిధంగా దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 3 ఎల్పీజీ సిలిండర్లను అందచేసిన ప్రభుత్వమే కూటమి ప్రభుత్వ మన్నారు. తరువాత మహిళలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 77 స్వయం సహాయక సంఘాలకు రూ.11. 25కోట్ల విలువైన చెక్కును గ్రూపు మహిళలకు ఎమ్మెల్యే ఏలూరి అందచేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జరుగుల సంధ్య, జయమ్మ, బత్తుల కృష్ణవేణి, ఉప్పుటూరు రమాదేవి, కర్రీ నాగేంద్రమ్మ, శారద, వనజ, పద్మావతి,రావిపాటి సం?ధ్య,జంపని రాద, పలువురు మహిళలు భారీగా ఈ సదస్సుకు తరలివచ్చారు.



## అసిస్టెంట్ గవర్నమెంట్ ఫీడర్ పదవి రావడం సంతోషం



**నమస్తే హైదరాబాద్ :** పట్టణానికి చెందిన బత్తుల రామకోటయ్యకి అసిస్టెంట్ గవర్నమెంట్ ఫీడర్ పదవి వచ్చిన నేపథ్యంలో శనివారం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మరియు ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర లీగల్ సమన్వయకర్త అబ్దుల్ జబ్బార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. కోటయ్యకు అసిస్టెంట్ గవర్నమెంట్ ఫీడర్ పదవి రావడం సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటిడీపీ నాయకులు షేక్ కరిముల్లా, రసూల్, మస్తాన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నిమజ్జన వేడుకలు.!!



**నమస్తే హైదరాబాద్ :** పెద్దవడుగూరు,వ్యాప్తంగా వినాయక చవితి పండుగ రోజు నుంచి వందలాది వినాయకుని విగ్రహాలకు నాలుగు రోజులుగా భక్తాదులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిత్యం అఖండ దీపారాధనలతో గణపతి గీతా లాపనతో పాటు భజన బృందాలు భజన పాటలతో పూజలు అందుకున్న గణనాథులు నిమజ్జనానికి బయలుదేరి వెళ్లారు.ప్రత్యేక మండపాలు, విద్యుత్ దీపాల అలంకరణతో పూజలు జరుగగా భక్తులు స్వాముల వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మండలంలో అధికారుల ఆంక్షలతో మండపాలు ఏర్పాటు చేసుకుని విగ్రహాలను కొలువు తీరిన గణపతులను సాయంకాలం ఎస్సీ కాలనీ మండపాల నుంచి ప్రత్యేక వాహనాల్లో యువ భక్తాదులు ఉత్సాహంగా ఆటపాటలతో నృత్యంలతో తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు.

## ఆలకుంట్ల శివ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**నమస్తే హైదరాబాద్ :** హిందువుల ఐక్యతకు జరుపుకునే పండుగ వినాయక చవితి అని ఆలకుంట్ల శివ కోరారు. శనివారం పానగలు ఒకటో వార్డులో ప్రతి ఒక్కవిగ్రహానికి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలకుంట్ల శివ మాట్లాడుతూ ప్రజలందరూ, ఆయురారోగ్యాలతో ,సుఖ, సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఉత్సవాలు ఐక్యతను, సామరస్య వాతావరణాన్ని పెంపొందిస్తాయన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ ని దర్శించుకోవడం వల్ల ప్రశాంతత. దైవభక్తి పొందుతున్న అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలకుంట్ల శ్రీ రాజ్, ఆలకుంట్ల వెంకన్న, ఓర్సు శివ, ఆలకుంట్ల వెంకన్న, గుండగోని పాపయ్య, ఆలకుంట్ల నాగరాజు, గండికోట సాయి, కు%శీ%చం నాగరాజు, శివ, బొంత విజయ్, ఓర్సు వెంకన్న, బొంత ఉదయ్, ఆకిటి సాయి, కోడదల సాయి, ఆలకుంట్ల పార్థు, తదితరులు పాల్గొన్నారు.



## ఈ ముక్క కలిపితే బాగుండేది



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మాలపల్లి ఎస్సీ కాలనీలో ఒక సిసి రోడ్ లో నుండి మరో సిసి రోడ్డుకు ఐదు అడుగులు పొడుగు, పది అడుగులు వెడల్పు, గ్యాప్ ఉంది ఆ ముక్కను కూడా అధికారులు దృష్టిలోకి తీసుకొని జాయింట్ కలిపినట్లయితే కాలనీవాసులకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని కాలనీవాసులు పలువురు శనివారం తెలియజేశారు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ఈ గ్యాప్ ను పూర్తి చేయవలసిందిగా కాలనీవాసులు కోరుతున్నారు

## కుర్చీ, నోటు పుస్తకాలు అందజేత



**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని ఎంపీపీ ఎస్ స్పెషల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ చైర్మన్ ఎస్టీ కాలనీ కి వెళ్లి క్యాంపెయిన్ నిర్వహించారు. తదుపరి పాఠశాల ఆవరణంలో నాలుగు మొక్కలను నాటించడం జరిగింది అంతేకాకుండా పాఠశాలకు దాతలైన పర్రె రామారావును నాగభూషణం అను ఇరువురు పిల్లలకునోట్ పుస్తకాలు , నాలుగు కుర్చీలు, బహుకరించారు. దాతలకు పాఠశాల తరపున ధన్యవాదాలను తెలియ జేశారు.

## గణేష్ నిమజ్జనం శాంతియుత వాతావరణంలో జరగాలి

### సిఐ ఎం భీమా నాయక్, ఎస్ ఐ టి కిషోర్ కుమార్



**నమస్తే హైదరాబాద్ :** గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా శాంతియుత వాతావరణం లో, దైవత్వంతో జరుపుకోవాలని సీఐ ఎం బీమా నాయక్ అన్నారు. పామూరు సర్కిల్ కార్యాలయం నందు శనివారం వినాయక మండపం కమిటీ సభ్యులు, గ్రామస్తులు తో సమావేశం ఎస్ ఐ టి కిషోర్ కుమార్ అధ్యక్షత న నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పంచాయతీ కార్యదర్శి జీవీ అరవింద రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ వినాయక నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు పూర్తి బాధ్యత వహించాలని వారన్నారు. అంతేకాకుండా 10 గంటల లోపు వినాయక నిమజ్జనం పూర్తి కావాలని కోరారు. నిమజ్జన పూర్తి అయ్యేంత వరకు డ్రోన్ కెమెరా ల తో నిఘా ఉంటుంది అని, మద్యం సేవించి భక్తులను ఇబ్బంది పెట్టినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు


28న దమయంతి మేనళ్లుళ్లు కిషోర్, మహేష్‌లు వినాయకచవితి సందర్భంగా జగన్నాథపురం నుంచి లోవరకండికి వచ్చారు. పండుగ కావడంతో దమయంతి కుమారుడు కార్తీక్ వారి ఇంటికి వచ్చిన బంధువులతో కలిసి గ్రామశివారుకెళ్లి వాలీబాల్ ఆడుతున్నారు. ఆ సమయంలోనే శివందొర కూడా అక్కడకు వెళ్లి నేను కూడా మీతో ఆడుతానని.. బెట్టింగ్ పెట్టుకొని ఆడదాం అని అడిగాడు. అందుకు కార్తీక్ అంగీకరించకపోవడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుని పెనుగులాటకు దారితీసింది. దీంతో శివందొరకు స్వల్పగాయాలయ్యాయి. అయితే విషయం తెలుసుకున్న శివందొర భార్య హేమలత ప్రక్క ఇంటిలో ఉన్న దమయంతిపై దుర్భాషలు ఆడుతూ గొడవకు దిగింది. అలా దమయంతి, హేమలత మధ్య గొడవ మరింత ముదరడంతో స్థానికులు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. దీంతో అక్కడికి వచ్చిన కార్తీక్ వారి ఇద్దరి మధ్య నిలబడి గొడవను ఆపమని కోరాడు. దీంతో శివందొర పట్టరాని కోపంతో మహిళల మధ్య గొడవలో నీకేం పని అంటూ తన వద్ద ఉన్న ఆయుధంతో ఒక్కసారిగా కార్తీక్ పై దాడి చేశాడు. ఆ దాడిలో కార్తీక్‌కి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో కార్తిక్ కుటుంబ సభ్యులు అతన్ని వెంటనే పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ కార్తిక్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు. కార్తీక్ మృతితో దమయంతి కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయింది. చిన్నపాటి మనస్పర్ధలకే యువకుడి హత్యకు దారి తీయడం జిల్లాలో సంచలనంగా మారింది.

# పాక్ సరిహద్దు తీవ్రవాదంపై భారత్‌కు చైనా మద్దతు



న్యూఢిల్లీ: ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతున్న పోరాటానికి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ నుంచి మద్దతు లభించింది. షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సు కోసం చైనాలో పర్యటిస్తున్న నరేంద్ర మోదీ (%చ్ఞితీవఅనతీఞ వీశీఅ%) ఆదివారంనాడు జిన్‌పింగ్ (%జీఱఅజూఱఅస్త్ర%)తో ద్వైపాక్షిక చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాక్ సరిహద్దు తీవ్రవాదం అంశాన్ని మోదీ ప్రస్తావించగా, జిన్‌పింగ్ భారత్‌కు మద్దతు తెలిపినట్టు విదేశాంగ శాఖ తెలిపింది. ఇరుదేశాల మధ్య వాణిజ్యం పెంపు, సరిహద్దుల్లో శాంతి నెలకొనడం, ఉభయదేశాల ప్రజల మధ్య సత్సంబంధాలపై ప్రధానంగా మోదీ, జిన్‌పింగ్ చర్చించినట్టు మీడియాతో మాట్లాడుతూ విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. సుంకాల విషయంలో అమెరికాతో ప్రతిష్ఠంభన తలెత్తిన నేపథ్యంలో మోదీ, జిన్‌పింగ్ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.భారత్, చైనా సైతం ఉగ్రవాద బాధిత దేశాలేనని జిన్‌పింగ్ దృష్టికి మోదీ తీసుకువచ్చారని, దీనిపై చైనా మద్దతు కోరారని విక్రమ్ మిస్రీ తెలిపారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలిసి వచ్చేందుకు చైనా సుముఖత వ్యక్తం చేసిందన్నారు. పాకిస్థాన్‌తో సన్నిహితంగా ఉండే చైనా గత జూన్‌లో జరిగిన ఎస్‌సీఓ మీట్‌లో పహల్గాం ఉగ్రదాడిని సంయుక్త ప్రకటనలో ప్రస్తావించలేదు. దీంతో సంయుక్త ప్రకటనపై సంతకం చేసేందుకు ఇండియా నిరాకరించింది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడికి బదులు బలోచిస్థాన్‌లో ఘటనలను ఆ ప్రకటనలో చైనా ప్రస్తావించింది.కాగా, రష్యా నుంచి చమురు కొనుగోలుపై అక్కసు వెళ్లగక్కుతున్న డొనాల్డ్ ట్రంప్ తొలుత భారత్‌పై 25 శాతం సుంకాలు విధించి, అదనంగా మరో 25 శాతం సుంకాలు పెంచారు. ఈ క్రమంలో ఇండో-చైనా తిరిగి ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ సందర్భంగా వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని, సంబంధాలను మూడో దేశం కోణం నుంచి ఇరుదేశాలు చూడరాదని కూడా మోదీ-జిన్‌పింగ్ సమావేశంలో ఒక అవగాహనకు వచ్చినట్టు విక్రమ్ మిస్రీ తెలిపారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ, గ్లోబల్ అంశాలు, ఉగ్రవాదం వంటి సవాళ్లను సమష్టిగా ఎదుర్కోవాల్సిన అవసరాన్ని కూడా ఉభయనేతలు గుర్తించినట్టు చెప్పారు.

# ఏపీ మహిళలకు మరో గుడ్ న్యూస్.. ఆ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం



ఏపీ సర్కార్ అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం క్రమంగా మరింత విస్తరిస్తోంది. ఇప్పటివరకు ఎంపిక చేసిన బస్సుల్లోనే ఉచిత ప్రయాణం కల్పిస్తుండగా.. ఇప్పుడు గ్రౌండ్ బుకింగ్ విధానంలో నడిచే బస్సులకు కూడా ఈ పథకం వర్తించేలా ఆర్టీసీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని బస్సులను కండక్టర్లు లేకుండా నడుపుతూ.. రెండు%-%మూడు బస్టాండ్లలో మాత్రమే ఆగే విధంగా ఆర్టీసీ నిర్వహిస్తోంది. ఇలాంటి బస్సుల్లో ప్రయాణించే వారికి టికెట్లు ఆయా బస్టాండ్లలోనే గ్రౌండ్ బుకింగ్ విధానం ద్వారా జారీ చేస్తారు. ఇప్పుడు వీటిలోనూ మహిళలు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారు.

ఈ సడలింపు ముఖ్యంగా పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులకు వర్తిస్తుంది. అంటే చిన్న పట్టణాల నుంచి గ్రామాల వరకు నడిచే సాధారణ బస్సుల నుంచి, దూర ప్రయాణాలకు ఉపయోగించే ఎక్స్‌ప్రెస్ బస్సుల దాకా మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం లభిస్తోంది.

అంతేకాదు.. సింహాచలం కొండపైకి వెళ్లే సిటీ బస్సుల్లోనూ 'స్త్రీ శక్తి' పథకం అమలులోకి వచ్చింది. యాత్రికుల ఇబ్బందులు తలెత్తకుండా ఆ బస్సులకు ఘాట్ టోల్ ఫీజు మినహాయించాలని ఆర్టీసీ అధికారులు దేవస్థానం ఈవోకి లేఖ రాసి ప్రత్యేక అనుమతి కోరారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న ఈ పథకం.. విద్యార్థినులు, ఉద్యోగినులు, వృత్తి నిమిత్తం ప్రయాణించే మహిళలకు మరింత సౌలభ్యం కలిగించేలా మారుతోంది.

# 'భారత్-చైనా ప్రత్యర్థులు కాదు, భాగస్వాములు'.

షాంఘై సహకార సంస్థ ( %ూజూ%) శిఖరాగ్ర సమావేశానికి ముందు ఆదివారం (ఆగస్టు 31) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను భేటీ అయ్యారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బెదిరింపుల మధ్య ప్రపంచం మొత్తం ఈ సమావేశాన్ని చూస్తోంది. భారతదేశం-చైనా ఒకరికొకరు ప్రత్యర్థులు కాదని, అభివృద్ధి భాగస్వాములని ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ స్పష్టం చేశారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. విభేదాలు వివాదాలుగా మారకూడదని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, భారతదేశం-చైనా మధ్య మంచి సంబంధాలు మన ఆర్థిక వృద్ధికి, ప్రపంచానికి ముఖ్యమైనవని అన్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను పెంచే అంశాలపై ఇద్దరు నాయకులు చర్చించారని ఆయన అన్నారు. దీంతో పాటు, వాణిజ్య లోటును తగ్గించడానికి రాజకీయ, వ్యూహాత్మక దిశలో పనిచేయడంపై చర్చ జరిగింది. ప్రధాని మోదీ, జి జిన్‌పింగ్ మధ్య జరిగిన సమావేశంలో ట్రంప్ సుంకాల మధ్య రెండు దేశాల మధ్య సంబంధాలపై కూడా చర్చించారు.

2026లో భారతదేశం ఆతిథ్యం ఇవ్వనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌ను ప్రధాని మోదీ ఆహ్వానించారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఎవరూ మరొకరికి ప్రత్యర్థి కాదని, పరస్పర విభేదాలను వివాదాలుగా మారనివ్వబోమని, రెండు దేశాలు ధృవీకరించాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, భారతదేశం-చైనా రెండూ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కోరుకుంటున్నాయని, వారి సంబంధాలను ఏ మూడవ దేశం దృక్కోణం నుండి చూడకూడదని ప్రధాని మోదీ అన్నారు.

"భారతదేశం-చైనాలోని 2.8 బిలియన్ల ప్రజల మధ్య పరస్పర గౌరవం, పరస్పర ఆసక్తి ఆధారంగా స్థిరమైన సంబంధం అవసరం" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. చర్చల సందర్భంగా, ద్వైపాక్షిక సంబంధాల నిరంతర అభివృద్ధికి సరిహద్దు ప్రాంతాలలో శాంతి, స్థిరత్వం ప్రాముఖ్యతను ప్రధాని మోదీ స్పష్టం చేశారు. గత సంవత్సరం సైనిక ఉపసంహరణ, అప్పటి నుండి సరిహద్దు ప్రాంతాలలో శాంతిని కొనసాగించడంపై ఇద్దరు నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.



భారత్-చైనా మధ్య బలమైన ఆర్థిక వ్యవస్థ, వాణిజ్య సంబంధాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించగలవని రెండు దేశాలు విశ్వసిస్తున్నాయి. అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మధ్య ఈ ప్రకటన అమెరికాకు బలమైన సందేశం. అమెరికా 50 శాతం సుంకాలు విధించిన తర్వాత, భారతదేశం కొత్త వాణిజ్య భాగస్వాముల కోసం వెతకడం ప్రారంభించింది.

# 14 ఏళ్ల తర్వాత ఆగస్టులోనే అత్యధిక వర్షపాతం.. ఈ ప్రాంతాల్లో భారీగా నమోదు..



మీకు ఇప్పటివరకు దేశంలో కురిసిన భారీ వర్షాల రికార్డ్ గురించి తెలుసా? ఆగస్టు నెలలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వర్షాలు కురిశాయి. ముఖ్యంగా వాయవ్య భారతదేశంలో 2001 తర్వాత ఇంత భారీ వర్షపాతం నమోదు కావడం ఇదే మొదటిసారి.భారత వాతావరణ శాఖ (%×వీణ%) చెప్పిన డేటా ప్రకారం, ఈ ఆగస్టులో 265 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం కంటే 34.5% ఎక్కువ. అంటే, గత 14 ఏళ్లలో ఆగస్టు నెలలో ఇదే అత్యధిక వర్షపాతం (%ూబస్త్రబర్ 2025 ప్తమ్రుజఎ తీఱఅం%). 1901 నుంచి ఈ లెక్కలను చూస్తే, ఇది 13వ అత్యధిక వర్షపాతం కావడం విశేషం.వాయవ్య భారతంలో హవా

ఈ సీజన్‌లో జూన్, జూలై, ఆగస్టు మూడు నెలలూ వాయవ్య భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిశాయి. జూన్‌లో 111 మి.మీ వర్షం (42% ఎక్కువ), జూలైలో 237.4 మి.మీ (13% ఎక్కువ) నమోదైంది. ఇక ఆగస్టులో 265 మి.మీతో సాధారణం 197.1 మి.మీ కంటే చాలా ఎక్కువ.

మొత్తంగా జూన్ 1 నుంచి ఆగస్టు 31 వరకు 614.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం 484.9 మి.మీ కంటే 27% ఎక్కువ. ఈ భారీ వర్షాలకు కారణం? యాక్టివ్ మాన్సూన్ పరిస్థితులు వర్షాలను మరింత పెంచాయని చెబుతోంది.

పంజాబ్‌లో దశాబ్దాల తర్వాత వరదలు

ఈ భారీ వర్షాలు ఓవైపు ప్రకృతి అందాలను తెచ్చినా, మరోవైపు మాత్రం కొన్ని ప్రాంతాల్లో విధ్వంసం సృష్టించాయి. పంజాబ్‌లో దశాబ్దాల తర్వాత ఇంత భారీ వరదలు వచ్చాయి. నదులు ఉప్పొంగి, కాలువలు పొంగిపొర్లడంతో వేల హెక్టార్ల వ్యవసాయ భూములు నీట మునిగాయి. లక్షలాది మంది స్థానికులు నిరాశ్రయులయ్యారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కశ్మీర్‌లో కూడా క్లౌడ్‌బర్స్ట్‌లు ఫ్లాష్ ఫ్లడ్స్ కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. ఈ విపత్తులు ఆ ప్రాంతాల్లో జనజీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి.

# మహిళా సాధికారికతకు సర్కారు సన్నాహాలు

గోదావరిఖని, ఆగస్టు 31కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారికతపై దృష్టి సారించింది. మహిళలను కోటీశ్వర్లను చేస్తామని అధికారంలోకి వచ్చిన పార్టీ అందుకు అడుగులు వేస్తోంది. గ్రామీ ణాభివృద్ధి, పంచాయతీరాజ్‌శాఖ నేతృత్వంలో క్షేత్ర స్థాయి నుంచి మహిళలను సాధికారత వైపు నడిపిం చేందుకు కృషి చేస్తోంది. మహిళా సంఘాల ఆధ్వ ర్యంలో మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు నడిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. 60ఏళ్లు దాటిన మహిళలను కూడా గ్రూపులుగా ఏర్పాటుకు సిద్ధపడుతోంది. ప్రభుత్వమే మహిళలకు అనేక రకాల బీమాను తీసుకువచ్చేందుకు కసరత్తులు మొదలు పెట్టింది. ప్రతీ స్వయం సహాయక సంఘాల మహిళ లకు రూ.10లక్షల ప్రమాద బీమాను వర్తింప చేస్తు న్నది. ఇందిరా మహిళా శక్తి ద్వారా అనేక ఆర్థిక పథకాలను ప్రవేశపెడుతోంది. పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళా గ్రూపులన్నింటికి ఒకే పరిపాలన విభాగం నుంచి పనులు జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుం టున్నది. ఇంత కాలం పట్టణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్(మెప్మా) ఆధ్వర్యంలో, గ్రామీణ ప్రాంతాల్లో డీఆర్‌డీఏ నుంచి కార్యకలాపాలు నడిచేవి. మూడు మాసాలుగా మెప్మాను డీఆర్‌డీఏ కిందకు తీసుకువచ్చి గ్రామీణ, పట్టణ ప్రాంతాల మహిళ సమాఖ్యలకు ఒకే విధమైన ప్రయోజనాలు అందేలా కార్యాచరణ తీసుకున్నది.జిల్లాల వారీగా మహిళా సంఘాల్లో ఉండే నిరక్ష రాస్యులను వంద శాతం అక్షరాస్యత వైపు తీసుకెళ్లాల నేది ప్రభుత్వం లక్ష్యంగా చేసుకున్నది. జిల్లాలో 1.1లక్షల మహిళలు గ్రామీణ ప్రాంతాల్లో సంఘాలుగా ఉన్నారు. జిల్లాలో మొత్తం 10,750 సంఘాలు ఉన్నా యి. ఇందులో 49500మంది నిరక్షరాస్యులుగా ఉన్నట్టు ప్రభుత్వం తేల్చింది. మొదటి విడుతగా 28326 మం దిని అక్షరాస్యులుగా చేయాలనేది డీఆర్‌డీఏ లక్ష్యంగా పెట్టుకున్నది. వీరిని సంవత్సర కాలంలో అక్షరాస్యులను చేయాలనేది కాలపరిమితిగా ప్రయత్నాలు చేస్తోంది. నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఉల్లాస్ యాప్‌లో నమోదు చేసే విషయంలో, గుర్తించే విషయంలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానంలో ఉన్నది. మహిళా సంఘం రుణం పొందితే అందులో ఒక మహిళ చనిపోతే ఆ మహిళపై ఉన్న



అప్పు మహిళా సంఘం చెల్లించాల్సి ఉంటుంది. కానీ బీమా వల్ల ఆమెపై ఉన్న అప్పును బీమా సంస్థనే చెల్లించేలా ప్రభుత్వం సహకరిస్తున్నది. స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలందరికి ప్రమాద బీమా కింద రూ.10లక్షలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నది. సంఘాల్లో ఉండే మహిళలు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10లక్షలు వచ్చేలా ఈ పథకం రూపొందించింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 65లక్షల మంది స్వయం సహాయక సం ఘాల్లో సభ్యులుగా ఉన్నారు. 18 నుంచి 60ఏళ్ల వయసు ఉన్న వారు మాత్రమే ఈ సంఘాలకు అర్హులు. 60ఏళ్లు దాటిన మహిళలు కూడా గ్రూపు లుగా తయారు చేయాలని, వృద్ధ మహిళలకు కూడా హక్కులు ఉంటాయని ప్రభుత్వం నిర్ణయం తీసుకు న్నది. అంతేకాకుండా 14 నుంచి 18ఏళ్ల బాలికలను స్వయం సహాయ సంఘాలుగా ఏర్పాటు చేయాలని చూస్తున్నది. ఎవరికి వారుగా ఉన్న వికలాంగులను కూడా గ్రూపులుగా చేసి అందులో స్త్రీ, పురుష సంఘాలను ఏర్పాటు చేసి ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చుతూ ఆర్థిక స్వయం శక్తివైపు నడిపించేందుకు ప్రభుత్వం యోచిస్తున్నది.

# ఎంసీహెచ్ రోగుల అరిగోస...



అనాలోచిత నిర్ణయాలతో గోదావరి సమీపంలో నిర్మించిన మాతా శిశు ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్) వల్ల ప్రతియేటా ఇ బ్బందులు కలుగుతూనే ఉన్నాయి. మంచిర్యాల నగర సమీపంలో ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు తెరిచినప్పు డల్లా ఆస్పత్రి భవనం నీట మునుగుతోంది. దీంతో అందులో చికిత్స పొందుతున్న గర్భిణులు, బాలింతలు, శిశు వులకు ఎనలేని కష్టాలు ఏర్పడుతున్నాయి. లూజ్ సాయిల్ కారణంగా శాశ్వత కట్టడాలకు స్థలం పనికి రాదని తెలిసినా.. ఎంసీహెచ్ భవనాన్ని అక్కడే నిర్మిం చడంలో అధికారులు క్షమించరాని తప్పిదానికి పాల్ప డ్డారనే అపవాదులు మూటగట్టుకోవాల్సి వస్తోంది. గ తంలో ఎంసీహెచ్ ప్రస్తుత ప్రభుత్వ జనరల్ హాస్పిట ల్‌లో ఉండేది. 30 పడకలతో గర్భిణులు, శిశువులు, బా లింతలకు చికిత్స లభించేది. అయితే మహిళల సంఖ్య కు సరిపడా సౌకర్యాలు లేకపోవడంతో కొత్త భవనం నిర్మించాలనే తలంపునకు అధికారులు వచ్చారు. దీంతో వైద్య ఆరోగ్యశాఖకు ప్రతిపాదనలు పంపగా 2017-12- 22న నేషనల్ హెల్త్ స్కీంలో భాగంగా 100 పడకలతో కూడిన నూతన ఆస్పత్రి మంజూరైంది. ఆస్పత్రికి అ నువైన స్థలం కేటాయించాలని అప్పటి కలెక్టర్ కర్ణణ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మొదట జిల్లా ఆస్పత్రి సమీంలోని ఓ ప్రైవేటు భవనాన్ని ఎంసీహెచ్ కోసం ప్రతిపాదించినా చివరకు వివిధ కారణాల వల్ల దాన్ని రద్దు చేశారు. దీంతో స్థానిక ప్రభుత్వ అతిథి గృహ ఆవరణలో (ప్రస్తుత సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ స్థలం) ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలని నిర్ణయిం చారు. అనంతరం కారణాలు ఏమైనా చివరకు గోదా వరి నది సమీపంలోని భూధాన్ బోర్డుకు చెందిన స్థలంలో భవన నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.రూ. 17 కోట్లతో భవనం నిర్మాణం...


ఎంసీహెచ్ భవనం కోసం స్థలం ఎంపిక చేయడం తో కేంద్ర ప్రభుత్వ నిధులు రూ. 17 కోట్లతో (ప్రస్తుతం భవనం ఉన్నచోట) నిర్మాణం చేపట్టారు. 2018లో ప్రారంభమైన పనులు నాలుగేళ్ల అనంతరం పూర్తికాగా 2022 మార్చి 4న అప్పటి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మం త్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా ప్రారంభిం చారు. నూతన భవనం అందుబాటులోకి రావడంతో అ ప్పటిదాకా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆవరణలో కొన సాగుతున్న మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని అదే సంవ త్సరం మేలో నూతన భవనంలోకి మార్చారు. ఆసుప త్రిలో చికిత్సకు అవసరమైన సుమారు రూ. 3 కోట్ల విలువగల అధునాతన పరికరాలు, సామగ్రి మంజూ రు కావడంతో గర్భిణులు, బాలింతలు, శిశువులకు నా ణ్యమైన చికిత్స అందించారు. ఎంసీహెచ్‌పై ఆధారపడి 150 మంది వరకు మహిళలు, శిశువులు చికిత్స పొందుతుంటారు.నూతన భవనంలోకి ఎంసీహెచ్ మారిందనే సంతో షం మూడు నెలలకే ఆవిరైంది.

# సినిమా



## అరె ఎంట్రా ఇది.. అప్పట్లో సెన్సేషన్ ఈ అమ్మడు..

పైన ఫోటోలో కనిపిస్తున్న ఆ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా..? ఒకప్పుడు ఇండస్ట్రీలో చక్రం తిప్పిన ముద్దుగుమ్మ. మాధురీ దీక్షిత్ లా స్టార్ హీరోయిన్ కావాలని .. ఎన్నో కలలతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. కానీ అంతగా సక్సెస్ మాత్రం కాలేకపోయింది. కానీ ఒకప్పుడు అందం, అభినయంతో మాయ చేసింది. తెలుగు, హిందీ భాషలలో అనేక చిత్రాల్లో నటించి మెప్పించింది. ఆమె పేరు అంటారా మాలి. ప్రముఖ పోటోగ్రాఫర్ జగదీష్ మాలి కుమార్తె. 1998లో ధుందతే రహా జావోగే సినిమాతో బాలీవుడ్ సినిమా ప్రపంచంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 1999లో సుమంత్ సరసన ప్రేమకథ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన ఈ ప్రేమకథ చిత్రానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. తెలుగులో చేసింది ఒక్క సినిమానే అయినప్పటికీ మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ.అలాగే రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన పలు చిత్రాల్లో నటించి ఫేమస్ అయ్యింది. తన కెరీర్‌లో వివేక్ ఒబెరాయ్, అజయ్ దేవగన్, అభిషేక్ బచ్చన్, అక్షయ్ కుమార్ వంటి అనేక మంది స్టార్లతో కలిసి పనిచేసింది. కానీ ఆమె మాత్రం స్టార్ డమ్ అందుకోలేదు. 'ఖిలాడి 429', 'రోడ్', 'దర్ణ మన హై', 'కంపెనీ', 'మై మాధురి దీక్షిత్ బన్నా చాహతీ హూన్' వంటి చిత్రాల్లో నటించింది. చివరిసారిగా 2010లో వచ్చిన అండ్ వన్స్ ఎగైన్ చిత్రంలో కనిపించింది. ఈ చిత్రంలో సన్యాసి పాత్రలో కనిపించింది. అందుకు ఆమె గుండు చేయించుకుంది. ఇప్పుడు పైన ఫోటోలో కనిపిస్తున్న ఫోటో ఆ సినిమాలోనిదే.2009లో అంటారా జీక్యూ ఇండియా ఎడిటర్ చే కుర్రియన్ ను వివాహం చేసుకుంది. వీరికి పాప జన్మించింది. పెళ్లి తర్వాత సినిమా ప్రపంచానికి దూరంగా ఉంది. 2013లో అంటారా వార్తలలో నిలిచింది.ఆమె తండ్రి జగదీష్ మాలి మింక్ బ్రార్, వెర్సోవా వీధుల్లో అర్ధనగ్న స్థితిలో కనిపించారు. దీంతో తండ్రిని వదిలేసిందనే ఆరోపణలు వచ్చాయి. అయితే తాను గర్భవతిగా ఉన్న సమయంలో తన తండ్రి మానసిక స్థితి బాగలేకపోవడంతో ఇంట్లో నుంచి బయటకు వెళ్లడాని.. కానీ వదిలేశానంటూ విమర్శలు రావడం కరెక్ట్ కాదని తెలిపింది. ఈ ఘటన జరిగిన కొన్ని నెలలకు ఆమె తండ్రి మే 13, 2013న మరణించారు.



## ఛపాతి వర్సెస్ అన్నం.. మంచి నిద్రకోసం ఢిన్నర్‌లో ఏది తినడం బెస్ట్!

రాత్రి భోజనం సమయంలో అన్నం తినాలా? లేదా చపాతీలు తినాలి అనే సందేహం చాలా మందితో ఉంటుంది. అయితే ఈ రెండూ భారతీయ ఆహారంలో ప్రధానమైన ఆహారాలు. కానీ అవి జీర్ణక్రియ, నిద్ర నాణ్యతను భిన్నంగా ప్రభావితం చేస్తాయి. నిద్రను నియంత్రించడంలో కార్బోహైడ్రేట్లు ప్రత్యక్ష పాత్ర పోషిస్తాయి. కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారాలు సెరోటోనిన్, మెలటోనిన్ ఉత్పత్తిని పెంచుతాయి. ఈ హార్మోన్లు శరీరం విశ్రాంతి తీసుకోవడానికి, బాగా నిద్రపోవడానికి సహాయపడతాయి. అయితే ఇక్కడ మనకు కార్బోహైడ్రేట్ రకం కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే సాధారణ కార్బోహైడ్రేట్లు (తెల్ల బియ్యం వంటివి) త్వరగా జీర్ణమవుతాయి, అయితే సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు (హెూల్ వీట్ బ్రెడ్ వంటివి) శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తాయి.

ఛపాతి వర్సెస్ అన్నం

రాత్రి భోజనం: మీకు రాత్రి భోజనం త్వరగా జీర్ణం కావాలనుకుంటే రైస్‌ను తీసుకోండి. ఇది కడుపుకు తేలికగా ఉంటుంది. అలాగే త్వరగా జీర్ణం అవుతుంది. అందుకే చాలా మంది దీనిని రాత్రి భోజనంలో ఇష్టపడతారు. అధ్యయనాల ప్రకారం, బియ్యం వంటి అధిక గ్లైసెమిక్ ఆహారాలు మెదడులో ట్రిప్టోఫాన్‌ను వేగంగా విడుదల చేయడం ద్వారా మీరు త్వరగా నిద్రపోవడానికి సహాయపడతాయి.

రాత్రి చపాతీ: గోధుమ చపాతీలలో ఫైబర్, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. అవి శక్తిని నెమ్మదిగా రిలీజ్ చేస్తాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిల హెచ్చుతగ్గులు నివారిస్తాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు లేదా మధుమేహ వ్యాధిగ్రస్తులకు వీటిని తీసుకోవడం ఉత్తమం. అలాగే, చపాతీ జీర్ణం కావడానికి అన్నం కంటే ఎక్కువ సమయం పడుతుంది, కాబట్టి రాత్రిపూట ఎక్కువ మొత్తంలో తినడం వల్ల బరువుగా లేదా ఉబ్బరం అనిపించవచ్చు.

మంచి నిద్రకు ఏది మంచిది?

మీరు రాత్రి భోజనంలో సులభంగా జీర్ణమయ్యే ఆహారం కావాలనుకున్న, పడుకునే ముందు మీ శరీరాన్ని ఓవర్‌లోడ్ చేయకూడదనుకున్నా, అన్నం తినడం అలవాటు చేసుకోండి. ఎందుకంటే ఇది త్వరగా జీర్ణమై మీరు త్వరగా నిద్రపోవడానికి సహాయపడుతుంది. అలా కాదని మీకు చాలా సమయం కడుపు నిండినట్లు ఉండానుకున్నా, రక్తంలో చక్కెర సమతుల్యతను మెరుగుపరుచుకోవాలనుకుంటే మీరు చపాతీ తినడం బెస్ట్. చివరగా, మితంగా తినడం చాలా ముఖ్యం. అన్నం, చపాతీ రెండూ సరైన పరిమాణంలో తీసుకుంటే, మీరు బాగా నిద్రపోవడానికి సహాయపడతాయి.





## వంకాయ తింటున్నారా..? ఈ సమస్యలు ఉన్నవారు తింటే ఏమవుతుందో తెలిస్తే షాకే..

వంకాయ ఒక రుచికరమైన, పోషకమైన కూరగాయ. ఇందులో ఫైబర్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అయితే ఇది అందరికీ మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వంకాయను తినకుండా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది.

ఎవరు తినకూడదు? కారణాలు ఏంటీ?

నైట్ షేడ్ అలర్జీలు : వంకాయ 'నైట్ షేడ్' కుటుంబానికి చెందినది. ఈ కుటుంబంలో టమోటాలు, బంగాళాదుంపలు, మిరియాలు కూడా ఉంటాయి. ఈ కూరగాయల అలెర్జీ ఉన్నవారు వంకాయ తింటే చర్మంపై దద్దుర్లు, తలనొప్పి లేదా జీర్ణ సమస్యలు రావచ్చు.

కిడ్నీలో రాళ్లు : వంకాయలో ఆక్సలేట్లు ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారికి ఈ ఆక్సలేట్లు సమస్యను మరింత పెంచే అవకాశం ఉంది. కిడ్నీ సమస్యలు ఉన్నవారు వంకాయను తక్కువగా తీసుకోవడం లేదా డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది.



జీర్ణ సమస్యలు : వంకాయలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు సహాయపడినప్పటికీ.. ఇరిటబుల్ బౌల్ సింద్రోమ్ వంటి జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఉబ్బరం లేదా కడుపులో అసౌకర్యం కలిగించవచ్చు.

కొన్ని రకాల మందులు : నిరాశకు ఉపయోగించే మోనోఅమైన్ ఆక్సిడేస్ ఇన్హిబిటర్లు వంటి మందులు వాడేవారు వంకాయను నివారించడం మంచిది. వంకాయలోని 'టైరమైన్' అనే సమ్మేళనం ఈ మందులతో కలిపి రక్తపోటును పెంచే ప్రమాదం ఉంది. రక్తహీనత ఉన్నవారు: వంకాయలో 'నాసునిన్' అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో ఐరన్ శోషణను తగ్గించవచ్చు. ఐరన్ లోపంతో బాధపడుతున్నవారు లేదా రక్తహీనత ఉన్నవారు వంకాయను ఎక్కువగా తినకుండా ఉండాలి.

కీళ్ల నొప్పులు లేదా ఆర్థరైటిస్ : నైట్ షేడ్ కూరగాయలు కీళ్ల నొప్పులను పెంచుతాయని కొందరు నమ్ముతారు. దీనిపై శాస్త్రీయ ఆధారాలు స్పష్టంగా లేనప్పటికీ, కీళ్ల నొప్పులు ఉన్నవారు వంకాయను తినడం తగ్గించి, తమ ఆరోగ్యం ఎలా ఉందో గమనించవచ్చు.

తక్కువ రక్తపోటు : వంకాయ రక్తపోటును తగ్గించే గుణాలను కలిగి ఉంటుంది. ఇప్పటికే రక్తపోటు తక్కువగా ఉన్నవారు వంకాయను ఎక్కువగా తీసుకుంటే అలసట లేదా తల తిరిగినట్లు అనిపించవచ్చు.




## ఆసియాకప్‌నకు ముందే తేలిపోయిన టీమిండియా స్టార్ ప్లేయర్లు

దులీప్ ట్రోఫీ 2025 క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు ముగిశాయి. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా నార్త్ జోన్, సెంట్రల్ జోన్ సెమీఫైనల్‌కు చేరుకున్నాయి. ఈస్ట్ జోన్, నార్త్ ఈస్ట్ జోన్ జట్లు నిరాశను ఎదుర్కోవలసి వచ్చింది. ఈ రెండు జట్లతో పాటు, దులీప్ ట్రోఫీ మొదటి రౌండ్ కూడా కొంతమంది కీలక భారతీయ స్టార్లకు నిరాశను కలిగించింది. దీని కారణంగా, భారత టెస్ట్ జట్టులో చేరాలనే వారి వాదనకు ఇబ్బంది కలిగింది. దులీప్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు ఎవరికి మంచివి కావని తేలింది. ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ చాలా కాలంగా భారత టెస్ట్ జట్టుకు దూరంగా ఉన్నాడు. మొదట గాయం కారణంగా జరిగింది. తరువాత పూర్తిగా ఫిట్‌గా లేకపోవడంతో అతన్ని ఎంపిక చేయలేదు. దులీప్ ట్రోఫీ ద్వారా తిరిగి జట్టులోకి రావడానికి అతనికి ఒక సువర్ణావకాశం లభించింది. కానీ నార్త్ జోన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను ఒక వికెట్ మాత్రమే తీయగలిగాడు. అతను 34 ఓవర్లు బౌలింగ్ చేసి 136 పరుగులు ఇచ్చాడు. అతని 34 ఓవర్లలో ఐదు మాత్రమే మెయిడెన్. ఆట చివరి రోజున, అతను బౌలింగ్ చేయడానికి కూడా రాలేదు.

ఇంగ్లాండ్ పర్యటనలో కుల్దీప్ యాదవ్ కు ఒక్క టెస్ట్ కూడా ఆడే అవకాశం రాలేదు. అంతకుముందు గాయం కారణంగా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లలేకపోయాడు. వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరిగే టెస్ట్ సిరీస్‌కు సిద్ధం కావడానికి అతనికి ఒక సువర్ణావకాశం లభించింది. సెంట్రల్ జోన్ తరపున ఆడుతున్న ఈ స్పిన్ బౌలర్ నార్త్ ఈస్ట్ జోన్‌పై 32 ఓవర్లు బౌలింగ్ చేసి 97 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు.ముఖేష్ కుమార్ కూడా చాలా కాలంగా భారత టెస్ట్ జట్టుకు దూరంగా ఉన్నాడు. అతను తిరిగి రావడానికి ప్రయత్నిస్తున్నాడు. దులీప్ ట్రోఫీలో తూర్పు జోన్ తరపున ఆడిన అతను 14.5 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. మ్యాచ్ మొదటి రోజే అతని తొడ గాయంతో బాధపడ్డాడు. దీని కారణంగా, అతను మరింత బౌలింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు అతను రంజీ ట్రోఫీ కోసం వేచి ఉండాల్సి ఉంటుంది.

2025 దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ కెప్టెన్‌గా రియాన్ పరాగ్‌కు అవకాశం లభించింది. కానీ, ఈ యువ ఆటగాడు బ్యాటింగ్‌లో లేదా బౌలింగ్‌లో అద్భుతాలు చేయలేకపోయాడు. ఈస్ట్ జోన్ ఒకసారి బ్యాటింగ్‌కు వచ్చింది. పరాగ్ 47 బంతుల్లో 39 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. బౌలింగ్ చేస్తున్నప్పుడు, పరాగ్ 22 ఓవర్లు బౌలింగ్ చేసి 78 పరుగులు ఇచ్చాడు.

ఇంగ్లాండ్ పర్యటనకు ముందు భారత టెస్ట్ జట్టులో ఖలీల్ అహ్మద్ ఎడమచేతి వాటం బౌలర్‌గా కనిపించాడు. కానీ, దులీప్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో అతని ప్రదర్శన బలహీనంగా ఉంది. ఖలీల్ 17.3 ఓవర్లు బౌలింగ్ చేసి 70 పరుగులు ఇచ్చాడు. అతను రెండు వికెట్లు పడగొట్టాడు. కానీ, రెండూ లోయర్ ఆర్డర్‌లో ఉన్నాయి. దీపక్ లాగానే, అతను కూడా కొత్త బంతితో మ్యాజిక్ సృష్టించలేకపోయాడు. దీపక్ చాహర్ భారత టెస్ట్ జట్టులోకి ఎంపిక కావడానికి ఇంకా చాలా దూరంలో ఉన్నాడు. దులీప్ ట్రోఫీలో సెంట్రల్ జోన్ తరపున ఆడుతూ, అతను 15 ఓవర్లు బౌలింగ్ చేశాడు. అతను 64 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీసుకున్నాడు. నంబర్ 10 బ్యాటర్‌గా అతని ఏకైక విజయం లభించింది. దీపక్ కొత్త బంతితో బాగా రాణించలేకపోయాడు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..